TGTEL/25/A1907

# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక : 140 ఎడిటర్ : సింగిడి అమృత్, తెలంగాణ ఆదివారం.14.12.2025 పేజీలు : 8, వెల:రూ.2.00

PUBLISHED FROM ADILABAD,NIRAML,MANCHIRAL,KOMARAMBHEEM, ASIFABADKARIMNAGAR,JAGITIYALA,PEDAPALLI,JAI SHANKA BHUPALLI, NIZAMABAD,KAMAREDDY,MEDCHEL,HYDERABAD

## నేడు రెండో విడత పోరు

### పోలింగ్ వివరాలు

| | |
|---|---|
| జిల్లాలు : | 31 |
| మండలాలు : | 193 |
| పంచాయతీలు : | 3,911 |
| పోటీలో ఉన్న సర్పంచ్ అభ్యర్థులు | 12,782 |
| వార్డులు : | 29,917 |
| పోటీలో ఉన్న వార్డు అభ్యర్థులు | 71,071 |
| ఓటర్లు : | 57,22,665 |
| మహిళలు : | 29,26,306 |
| పురుషులు : | 27,96,006 |
| ఇతరులు : | 153 |
| పోలింగ్ స్టేషన్లు : | 38,337 |



హైదరాబాద్ : అమృత్ తెలంగాణ: రాష్ట్రవ్యాప్తంగా పంచాయతీల్లో నేడు రెండో విడత పోరు జరగనుంది. 193 మండలాల్లోని 3,911 పంచాయతీల్లో జరగనున్న సర్పంచ్ ఎన్నికలకు సర్వం సిద్ధం చేసినట్టు ఎన్నికల సంఘం శనివారమొక ప్రకటనలో తెలిపింది. సర్పంచ్ స్థానాలకు 12,782 మంది, వార్డు స్థానాలకు 71,071 మంది అభ్యర్థులు పోటీ పడుతున్నారు. ఆదివారం ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పోలింగ్, ఆ తర్వాత మధ్యాహ్నం 2 గంటల నుంచి కౌంటింగ్ నిర్వహించనున్నారు.

సాయంత్రం ఉప సర్పంచ్ ఎన్నిక నిర్వహిస్తామనీ, వీలు కాకుంటే సోమవారం పూర్తి చేయనున్నారు. ఇప్పటికే అబ్జర్వర్లు, మైక్రో అబ్జర్వర్ల నియామకం జరిగింది. 99 శాతం ఓటర్ స్లిప్‌ల పంపిణీ, సిబ్బందికి శిక్షణ పూర్తి అయ్యినట్టు పేర్కొంది. 31 జిల్లాల్లో 38,337 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేశారు. 57,22,665 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఇందులో 27,96,006 మంది పురుష ఓటర్లు, 29,26,306 మంది మహిళా ఓటర్లు, 153 మంది ఇతరులు ఉన్నారు. ప్రతీ పోలింగ్ స్టేషన్ వద్ద సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. ఎన్నికల నిర్వహణకు 4,593 మంది రిటర్నింగ్ అధికారులను, 30,661 మంది ఇతర సిబ్బందిని నియమించారు. మూడు విడతలకు కలిపి మొత్తం 2,489 మైక్రో అబ్జర్వర్లను నియమించినట్టు ఎన్నికల సంఘం తెలిపింది.

ఓటు వేసే వారు తమ ఎలక్షన్ కార్డు, ఆధార్ కార్డు, రేషన్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్ తదితర 18 రకాల ఐడీ కార్డులను అనుమతించినట్టు ఎన్నికల సంఘం పేర్కొంది. రాష్ట్ర వ్యాప్తంగా రెండో విడతలో 3,769 పోలింగ్ స్టేషన్లలో వెబ్ కాస్టింగ్ నిర్వహిస్తున్నారు. దీన్ని సెంట్రలైజ్డ్ చేసిన రాష్ట్ర ఎన్నికల సంఘం జిల్లా కలెక్టర్లు, ఎస్పీలకు లాగిన్ పాస్వర్డ్ ఇచ్చింది. ఏఏ పోలింగ్ స్టేషన్లో ఏం జరుగుతుందో వీరు తమ లాగిన్ ద్వారా ఎప్పటికప్పుడు సమీక్షించే అవకాశం ఉంటుంది. ఎక్కడైనా పోలింగ్, ఇబ్బందులు, ఇతర శాంతి భద్రతల సమస్య తలెత్తినప్పుడు తక్షణమే స్పందించి తగు చర్యలు తీసుకుంటారు. నెట్ సౌకర్యం లేని మారుమూల ప్రాంతాల్లో లోకల్ వీడియో రికార్డింగ్ ఏర్పాటు చేశారు. అలాగే ఫిర్యాదుల కోసం 92400212456 టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేశారు. ఓటర్లందరూ పోలింగ్‌లో స్వచ్ఛందంగా పాల్గొనాలని ఎన్నికల సంఘం పిలుపునిచ్చింది.

8.59 కోట్ల నగదు స్వాధీనం

గ్రామపంచాయతీ ఎన్నికల కోడ్ అమలైనప్పటినుంచి ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా రూ.8,59,39,858 నగదు స్వాధీనం చేసుకున్నామని ఎన్నికల సంఘం తెలిపింది. రూ.2.28,27,539 విలువైన మత్తు పదార్థాలు, రూ.3,46,95,639 విలువైన మద్యం సీజ్ చేశామని పేర్కొంది. 12,15,500 విలువ చేసే బంగారు ఆభరణాలు, రూ.69,16,560 విలువ చేసే ఇతర వస్తువులను స్వాధీనం చేసుకున్నట్టు తెలిపింది. ఇప్పటి వరకు 3,675 మందిపై ఎఫ్ఐఆర్ నమోదు చేశామనీ, 33,265 మందిని బైండోవర్ చేసినట్టు పేర్కొన్నారు.. సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టామని ఎన్నికల సంఘం వివరించింది.

## మెరిసిన మెస్సీ - సీఎం గోల్




హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: ప్రపంచ ఫుట్‌బాల్ సూపర్‌స్టార్, అర్జెంటీనా కెప్టెన్ లియోనల్ మెస్సీ రాకతో హైదరాబాద్ ఊగిపోయింది. ఇన్నేండ్లు టెలివిజన్ తెరపై అభిమాన ఆటగాడి ఫుట్‌బాల్ నైపుణ్యం చూసి మురిసిన హైదరాబాదీలు శనివారం ఉప్పల్ స్టేడియంలో సాకర్ స్టార్ గోల్ మేనియాలో పడిపోయారు. మెస్సి రాకతోఉప్పల్ స్టేడియం భావోద్వేగ ంతో ఉప్పొంగి పోయింది. అర్జెంటీనా యోధుడికి అపూర్వ స్వాగతం పలికింది. క్రికెటర్ల సిక్సర్లు, ఫోర్లతో హోరెత్తే ఉప్పల్ స్టేడియం శనివారం అందుకు భిన్నంగా గోల్స్, పాస్‌లు, డ్రిబ్లింగ్ స్కిల్స్‌తో ఆద్యంతం కన్నులపండుగగా సాగింది. కోల్‌కతా సాల్ట్ లేక్ స్టేడి యం ఘటనతో అప్రమత్తమైన హైదరాబాద్ పోలీసులు, నిర్వాహకులు ఉప్పల్ స్టేడియం ఈవెంట్‌ను విజయవ ంతంగా నిర్వహించారు. గోట్ టూర్ హైదరాబాద్‌లో లియోనల్ మెస్సీతో పాటు ఇంటర్ మియామి సహచర ఆటగాళ్లు లూయిస్ స్వారెజ్, డిపాల్‌లు పాల్గొన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ, తెలంగాణ ఫుట్‌బాల్ దిగ్గజాలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

మెస్సీపై రేవంత్ గెలుపు

ఉప్పల్ స్టేడియంలో జరిగిన గోట్ కప్ పోటీలో లియోనల్ మెస్సి జట్టుపై సీఎం రేవంత్‌రెడ్డి జట్టు ఘన విజయం సాధించింది. మెస్సీ రాకముందే సింగరేణి ఆర్ఆర్, అపర్ణ ఆల్‌స్టార్స్ జట్ల మధ్య ఎగ్జిబిషన్ మ్యాచ్ ఆరంభమైంది. ఎగ్జిబిషన్ మ్యాచ్‌లో సింగరేణి ఆర్ఆర్ జట్టు 3-1తో విజయం సాధించింది. ఆ తర్వాత మైదానంలోకి వచ్చిన మెస్సీ.. ఇరుజట్ల ఆటగాళ్లతో కరచాలనం చేసి, సీఎం రేవంత్‌తో కలిసి గ్రూప్ ఫోటో దిగారు. ఎగ్జిబిషన్ మ్యాచ్ అనంతరం ఏర్పాటు చేసిన పెనాల్టీ షౌటౌట్‌లో సీఎం రేవంత్‌రెడ్డి అలరించాడు. గోల్‌కీపర్ ఎడమ వైపునకు కిక్ చేయాలని సూచించినా%% రేవంత్‌రెడ్డి కుడి కాలు కిక్‌తో కుడి వైపు కార్నర్‌కు బంతిని పంపించి గోల్ కొట్టాడు. రేవంత్ టెక్నిక్‌తో మెస్సీతో పాటు స్వారెజ్, డిపాల్‌ను ఆకట్టుకున్నారు. ఫుట్‌బాల్ లో ప్రతిభావంతులైన యువ క్రీడాకారులతో ఉప్పల్ స్టేడియంలో నాలుగు కోచింగ్ క్లినిక్‌లు ఏర్పాటు చేశారు.

మెస్సీ, రేవంత్‌రెడ్డి స్టేడియంలో పరేడ్ చేస్తూ.. మధ్యలో చిన్నా రులతో కోచింగ్ క్లినిక్‌ల్లో సాకర్ స్కిల్స్ ప్రదర్శించారు. చిన్నారులతో కలిసి పాస్‌లు, డ్రిబ్లింగ్‌తో సందడి చేశారు. ఆఖర్లో మెస్సీ, రేవంత్, స్వారెజ్, డిపాల్‌లు సైతం ట్రయాంగిల్ పొజిషన్‌లో పాస్‌లు ఆడుతూ అభిమానులను అలరించారు. ఉప్పల్ స్టేడియంలో గోట్ టూర్ ముగింపు సందర్భంగా లోక్‌సభలో ప్రతిపక్షనాయకుడు రాహుల్ మైదానం లోకి వచ్చారు. మెస్సీ, రేవంత్‌తో కలిసి వేదికను పంచుకున్న రాహుల్‌గాంధీ.. సాకర్ స్టార్ తో సరదాగా సంభాషిస్తూ కనిపించారు. అనంతరం సింగరేణి ఆర్ఆర్ జట్టుకు గోట్‌కప్‌ను మెస్సీ ప్రదానం చేయగా, రన్నరప్ ట్రోఫీకి అపర్ణ ఆల్‌స్టార్స్‌కు సీఎం బహూకరించారు.

తెలంగాణ రైజింగ్‌లో భాగం కండి : సీఎం

గోట్ టూర్ ముగింపు వేడుకలో సీఎం రేవంత్‌రెడ్డి సింగిల్ లైన్ సందేశం ఇచ్చారు. 'తెలంగాణ ఈజ్ రైజింగ్. కమ్ జాయిన్ ది రైజ్' అంటూ మెస్సీకి చెప్పారు. లాంగ్వేజ్ ట్రాన్స్‌లేటర్ సహాయంతో మాట్లాడిన లియోనల్ మెస్సీ.. 'హైదరాబాద్‌కు రావటం ఎంతో సంతోషంగా ఉంది. ఇక్కడ అభిమానుల ప్రేమ, ఆదరణకు ధన్యవాదాలు' అని అన్నాడు. అర్జెంటీనా మెమెంటో జెర్సీని నిర్వాహకులకు మెస్సీ బహూకరించారు. ఈ సందర్భంగా ఆర్గనైజర్లు మెస్సీతో పాటు స్వారెజ్, డిపాల్‌కు జ్ఞాపికలు అందజేశారు. రాత్రి 8.57 గంటలకు ఉప్పల్ స్టేడియం నుంచి మెస్సీ బృందం బయటకు వచ్చింది. ఆ తర్వాత నేరుగా తాజ్ ఫలక్‌నుమా ప్యాలెస్‌కు చేరుకున్నారు. ఈరోజు రాత్రి ఇక్కడే బస చేయనున్న మెస్సీ.. రేపు ఉదయం ముంబయికి బయల్దేరి వెళ్తారు. అక్కడ క్రికెట్ క్లబ్ ఆఫ్ ఇండియాలో, వాంఖడె స్టేడియాల్లో జరగనున్న గోట్ టూర్‌లో పాల్గొంటారు. అంతకుముందు బాలీవుడ్, టాలీవుడ్ సెలబ్రిటీలు ఉప్పల్ స్టేడియంకు క్యూ కట్టారు. రాహుల్‌గాంధీతో పాటు ప్రియాంకగాంధీ కుమారుడు, కుమార్తె కూడా మెస్సీ ఫుట్‌బాల్ క్రీడను వీక్షించారు.

పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాట్లుచేశారు. కోల్‌కత్తా ఘటనతో తాము మరింత అప్రమత్తం అయ్యామని సిటీ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ చెప్పారు. ఎక్కడికక్కడ డ్రోన్ కెమెరాల ద్వారా ట్రాఫిక్‌ను, జనసమ్మర్ధాన్ని నియంత్రిస్తూ పోలీసులు చర్యలు తీసుకున్నారు. మ్యాచ్ ముగిశాక సీఎం రేవంత్‌రెడ్డి తన మనవడిని గ్రౌండ్‌లోకి తెచ్చి, మెస్సీకి పరిచయం చేశారు. సరదాగా మనవడితో ఫుట్‌బాల్ ఆడారు. కోల్‌కతా నుంచి శంషాబాద్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టులో దిగిన మెస్సీ నేరుగా ఫలక్‌నుమా ప్యాలెస్‌కు వెళ్లారు. అక్కడ వందమందితో ఏర్పాటు చేసిన మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమంలో పాల్గొన్నారు. మెస్సీని కలిసేందుకు కేవలం 250 మందికి మాత్రమే అనుమతినిచ్చారు. మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమం అనంతరం ఫొటోసెషన్ సందర్భంగా మెస్సిని మీట్ అయ్యే వారికి క్యూఆర్ కోడ్‌లను కేటాయించారు.

మ్యాచ్ సందర్భంగా ఉప్పల్ స్టేడియంలో ఏర్పాటు చేసిన లేజర్ షో ఆకట్టుకుంది. రాహుల్ సిప్లిగంజ్, మంగ్లీ మ్యూజికల్ ఈవెంట్ అభిమానులను అలరించింది. టాలీవుడ్ హీరో అల్లు అర్జున్ తన కొడుకు అయాన్, కుమార్తె అర్హతో స్టేడియంలో సందడి చేశారు. వెయిట్ లిఫ్టర్ ప్రగతి తదితరులు మెస్సిని చూసేందుకు పోటీపడ్డారు.

మెస్సీకి బ్రహ్మరథం

కోల్‌కతా నుంచి మధ్యాహ్నం హైదరాబాద్‌కు చేరుకున్న లియోనల్ మెస్సీకి ఇక్కడ విమానాశ్రయంలో ఘన స్వాగతం లభించింది. సీఎం రేవంత్‌రెడ్డి సహ పలువురు కాంగ్రెస్ నాయకులు, ఈవెంట్ నిర్వాహకులు మెస్సీకి వెల్‌కమ్ చెప్పారు. శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ నుంచి మెస్సీ సహ లూయిస్ స్వారెజ్, డిపాల్‌లు ఫలక్‌నుమాలోని తాజ్ ఫలక్‌నుమా ప్యాలెస్‌కు చేరుకున్నారు. మెస్సీ రాకతో ఎయిర్‌పోర్ట్ నుంచి తాజ్ ఫలక్‌నుమా ప్యాలెస్ వరకు సాకర్ స్టార్‌కు అభిమానులు బ్రహ్మరథం పట్టారు. సాయంత్రం విశ్రాంతి తీసుకున్న మెస్సీ.. రాత్రి 8.04 గంటలకు ఉప్పల్ స్టేడియంలో అడుగుపెట్టాడు.

## విజన్ 2047 కాదు పాయిజన్ 2047



సుల్తాన్ బజార్ :అమృత్ తెలంగాణ: రేవంత్‌రెడ్డి విజన్ 2047 అని డబ్బా కొట్టుకుంటున్నారు కానీ ఇది విద్యార్థుల పాలిట పాయిజన్ 2047గా మారిందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. రేవంత్ రెడ్డికి నిజాయితీ ఉంటే గురుకులాల్లోని పిల్లలకు కడుపునిండా అన్నం పెట్టాలన్నారు. హైదరాబాద్ బాగ్‌లింగంపల్లి మైనార్టీ గురుకుల పాఠశాలలో ఫుడ్ పాయిజన్‌తో అస్వస్థతకు గురై కింగ్ కోఠి జిల్లా ప్రభుత్వాస్పత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థినులను బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాలేరు వెంకటేష్, ముఠా గోపాల్‌తో కలిసి ఆయన శనివారం పరామర్శించారు. బాలికలకు అందుతున్న వైద్యం గురించి డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మీడియాతో హరీశ్‌రావు మాట్లాడారు. రాష్ట్రంలో ప్రతిరోజూ ఏదో ఒక గురుకుల పాఠశాలలో, ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు కలుషిత ఆహారం తిని ఆస్పత్రుల పాలవుతున్నారని తెలిపారు.

మొన్న శామీర్‌పేట్ బీసీ గురుకుల పాఠశాలలో అన్నంలో పురుగులు వస్తున్నాయని విద్యార్థులు ఏకంగా పోలీస్‌స్టేషన్‌కు వెళ్లారని చెప్పారు. నిన్న మాదాపూర్‌లో, బాగ్‌లింగంపల్లిలో కలుషిత ఆహార ఘటనలు వెలుగు చూశాయని తెలిపారు. ఆస్పత్రిలో చేరిన విద్యార్థులు భయంతో మళ్లీ హాస్టల్‌కు వెళ్లబోమని చెబుతున్నారన్నారు. కేసీఆర్ హయాంలో సన్నబియ్యంతో నాణ్యమైన ఆహారం విద్యార్థులకు అందేదని, ఇప్పుడు దొడ్డు బియ్యం పెడుతున్నారని ఆరోపించారు. అన్నం ఉడకడం లేదని, సరైన భోజనం పెట్టట్లేదని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు. మెస్సితో ఫుట్‌బాల్ ఆడేందుకు మేస్త్రీ కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నారని, అదే డబ్బుతో పిల్లలకు ఒక పూట కడుపునిండా భోజనం పెట్టొచ్చు కదా? అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి ఫుట్‌బాల్ మ్యాచ్‌లకు, ఢిల్లీ పర్యటనలకు సమయం ఉంది కానీ ఆస్పత్రుల్లో ఉన్న విద్యార్థులను పరామర్శించేందుకు మాత్రం ఆయనకు సమయం లేదని విమర్శించారు.

కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీకి ఫుట్‌బాల్ మ్యాచ్‌లపై ఉన్న శ్రద్ధ, చనిపోతున్న రైతులు, విద్యార్థులపై లేదా? అని ప్రశ్నించారు. రాష్ట్రంలో రైతులు ఆత్మహత్య చేసుకుంటున్నా, విద్యార్థులు, ఆటో డ్రైవర్లు చనిపోతున్నా, బీసీలు పోరాటం చేస్తున్నా మొఖం చాటేసిన రాహుల్ గాంధీ.. నేడు ఫుట్‌బాల్ చూడటానికి వచ్చారని విమర్శించారు. కలుషిత ఆహారంతో బాధపడుతున్న విద్యార్థుల కన్నీళ్లు చూడాలని రాహుల్ గాంధీకి సూచించారు. త్రీ ట్రిలియన్ ఎకానమీ, ఫ్యూచర్ సిటీ అని గొప్పలు చెప్పడం కాదు.. ముందు హాస్టల్ పిల్లలకు పురుగులు లేని అన్నం పెట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీఎస్ఎన్ఐడీసీ మాజీ చైర్మెన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, పర్యాటక శాఖ మాజీ చైర్మెన్ గెల్లు శ్రీనివాస్ యాదవ్, బీఆర్ఎస్ గోషామహల్ ఇన్‌చార్జి ఆర్‌వీ మహేందర్ కుమార్ తదితర నాయకులు ఉన్నారు.

## సాఫ్ట్‌వేర్ ఉద్యోగుల హక్కుల రక్షణకు చట్టం తేవాలి



హైదరాబాద్ : అమృత్ తెలంగాణ: సాఫ్ట్‌వేర్ ఉద్యోగుల పరిస్థితి చూస్తే అంతా భేషుగ్గానే కనబడుతోందని హైకోర్టు పేర్కొంది. వాస్తవ పరిస్థితి అందుకు భిన్నంగా ఉందని అభిప్రాయపడింది. వారి దుస్థితి అసంఘిత కార్మికుల మాదిరిగా వారి దుస్థితి ఉందని తెలిపింది. భారీ జీతభత్యాలు, ఆకర్షణీయమైన సౌకర్యాలు, విలాసవంతమైన వసతులు ఉన్నప్పటికీ వాళ్ల ఉద్యోగాలకు భద్రత లేకుండా పోయిందని పేర్కొంది. దేశ ఆర్థిక పురోగతిలో కీలకపాత్ర పోషిస్తున్న సాఫ్ట్‌వేర్ ఉద్యోగుల శక్తి సామర్థ్యాలను అతిగా వినియోగించుకోవడం వల్ల 60 ఏండ్లకు రావాల్సిన అనారోగ్య సమస్యలు 30 ఏండ్లకే వస్తున్నాయని గుర్తు చేసింది. ఐటీ, హెల్త్ బీమాలను ఏండ్ల తరబడి చెల్లించిన వాళ్లకు చివరికి అవి లేకుండా పోతున్నాయని చెప్పింది.

సాఫ్ట్‌వేర్ ఉద్యోగులకు సామాజిక భద్రత, ఆరోగ్య భద్రతల కోసం చట్టాలు చేయాల్సిన అవసరముందని గుర్తు చేసింది. జీవన విధానానికి విరుద్ధంగా విధులను నిర్వహించే వారి కోసం చట్టాలను చేయాలని ప్రభుత్వాలకు సూచించింది. అగ్రిమెంట్ షరతులకు విరుద్ధంగా రాజీనామా చేస్తున్నందుకు రూ. 5.9లక్షల పరిహారం చెల్లించాలని ఐటీ కంపెనీ డిమాండ్ చేయడంపై కార్మిక శాఖకు ఫిర్యాదు చేసే చర్యలు లేవంటూ సాఫ్ట్‌వేర్ ఉద్యోగి రాజేశ్ వేసిన పిటిషన్‌పై జస్టిస్ నగేశ్ బీమపాక పైవిధంగా స్పందించారు. కాంట్రాక్ట్ చట్టంలోని సెక్షన్ 27 ప్రకారం ఒక వ్యక్తిని చట్టబద్ధమైన వృత్తి, వ్యాపారం, వాణిజ్యం చేపట్ట కుండా నిరోధించేందుకు వీల్లేదన్నారు. పిటిషనర్ 2019లో ఉద్యోగంలో చేరినప్పుడు అగ్రిమెంట్ పేపర్‌పై సంతకం చేశారని తెలిపారు. 2022 వరకు ఉద్యోగం చేశారని, అందుకు అనుగుణంగా అగ్రిమెంట్‌ను పెంచారని తప్పుపట్టారు. దీనిపై కార్మిక శాఖ చట్టాలను అమలు గురించి చర్యలు తీసుకోవాలన్నారు. విజయ బ్యాంక్ వర్సెస్ ప్రశాంత్ బి.నర్నవారే కేసులో సుప్రీం కోర్టు తీర్పును ప్రస్తావించారు. ఈ కేసులో పిటిషనర్ చెల్లించాలన్న పరిహారాన్ని కంపెనీ ఏ ప్రాతిపదికన నిర్ణయించిందో, తేల్చాలని కార్మిక శాఖను ఆదేశించారు. పిటిషనర్ రాజీనామాను ఆమోదించాలంటూ కంపెనీని ఆదేశించారు.ఉద్యోగుల సామాజిక భద్రతపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. పాలకులు ఆ ఉద్యోగులపై అధ్యయనం చేయాలని సూచించారు.

## ఇండిగో కీలక ప్రకటన




న్యూఢిల్లీ :అమృత్ తెలంగాణ: దేశీయ ప్రముఖ విమానయాన సంస్థ ఇండిగో కీలక ప్రకటన చేసింది. ఇటీవలి విమానాల రద్దు, ఆలస్యం కారణంగా తీవ్ర ఇబ్బం దులు ఎదుర్కొన్న ప్రయాణికులకు ఊరట కల్పిస్తూ నిర్ణయం తీసుకున్నది. సంక్షోభంతో ఇబ్బందిపడిన ప్రయాణికులకు పరిహారం అందించనున్నట్టు ప్రకటించింది. ఈ మేరకు ఎక్స్ వేదికగా ప్రకటన విడుదల చేసింది. బాధితులకు చెల్లించాల్సిన నష్టపరిహారం మొత్తం రూ.500 కోట్లు దాటుతుందని అంచనా వేసింది. విమానం బయలుదేరడానికి 24 గంటల ముందు రద్దయిన సర్వీసుల ప్రయాణికులకు, కొన్ని విమానాశ్రయాల్లో తీవ్రంగా చిక్కుకు పోయిన వారికి ఈ పరిహారం అందించనున్నట్టు కంపెనీ పేర్కొన్నది. నష్టపరిహారం అందించే ప్రక్రియను వీలైనంత పారదర్శకంగా, సులభంగా పూర్తి చేయడమే తమ లక్ష్యమని వివరించింది. డిసెంబర్ 3, 4, 5 తేదీల్లో తీవ్రంగా ప్రభావితమైన విమానాలను, విమానాశ్రయాల్లో చిక్కుకుపోయిన ప్రయాణికులను గుర్తించే పనిలో ఉన్నట్టు పేర్కొన్నది. జనవరిలో వారందరినీ సంప్రదించి సజావుగా పరిహారం అందిస్తామని వివరించింది. కాగా, ఇండిగో ఇప్పటికే వేలాది విమానాలు రద్దు, ఆలస్యం కావడంతో తీవ్రంగా ప్రభావితమైన ప్రయాణికులకు రూ.10 వేలు విలువైన అదనపు ట్రావెల్ వోచర్లను జారీ చేయనున్నట్టు ప్రకటించిన విషయం తెలిసిందే.

## రెండవ విడత గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఓటర్లందరూ బాధ్యతగా ఓటు హక్కును వినియోగించి వంద శాతం పోలింగ్‌కు సహకరించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా పిలుపునిచ్చారు.





మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ రాజర్షి షా

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి శనివారం బోరజ్, జైనథ్, బేల, సాత్నాల మండలాల్లోని పోలింగ్ సామాగ్రి డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలను ఆయన పరిశీలించి ఏర్పాట్లపై సిబ్బందికి సూచనలు చేశారు. డిసెంబర్ 14న ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్ జరుగుతుందని తెలిపారు. ఓటర్ స్లిప్‌తో పాటు 18 రకాల ఫోటో గుర్తింపు కార్డుల్లో ఏదైనా ఒకటి తీసుకురావాలని, చివరి సమయంలో గందరగోళం లేకుండా నిర్ణీత సమయంలోనే పోలింగ్ ప్రక్రియ పూర్తిచేయాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల్లో మొబైల్ ఫోన్లకు అనుమతి లేదని, సహాయ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. పోలింగ్ అనంతరం బ్యాలెట్ బాక్స్‌లకు సీల్ వేసి ఏజెంట్ల సంతకాలు తీసుకోవాలని, మధ్యాహ్నం 2 గంటలకు కౌంటింగ్ ప్రారంభించి పారదర్శకంగా, ప్రశాంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్, డిప్యూటీ కలెక్టర్ వంశీకృష్ణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ రెండో విడత ఎన్నికల నిర్వహణలో ఎలాంటి తప్పులకు తావు ఉండకూడదని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు.






సమావేశంలో మాట్లాడుతున్న నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి శనివారం నిర్మల్ పట్టణంలోని ఎన్టీఆర్ మినీ స్టేడియంలో ఏర్పాటు చేసిన ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రాన్ని ఆమె తనిఖీ చేసి, మండలాల వారీగా కౌంటర్లను పరిశీలించారు. సిబ్బంది సమయానికి పోలింగ్ కేంద్రాలకు చేరుకొని ఏర్పాట్లు పూర్తి చేయాలని, ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభించి నిర్బంధాలు లేకుండా నిర్వహించాలని సూచించారు. ప్రతి రెండు గంటలకు పోలింగ్ శాతం నివేదికలు పంపాలని తెలిపారు. సిబ్బందికి భోజనం, త్రాగునీరు వంటి సౌకర్యాలను పరిశీలించారు. జిల్లా ఎస్పీ జానకి షర్మిల మాట్లాడుతూ, రెండో విడత ఎన్నికలను పటిష్ట పోలీసు బందోబస్తుతో శాంతియుతంగా నిర్వహిస్తామని తెలిపారు. అనంతరం సోన్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలోని పోలింగ్ సామాగ్రి పంపిణీ కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేసి, విధులను జాగ్రత్తగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, ఆర్డీవో రత్నకళ్యాణి, డీఈవో భోజన్న, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఆశీర్వదిస్తే అభివృద్ధి చేసి చూపిస్తా : అడ్డగూడూరు స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థి



అడ్డగూడూర్: అమృత్ తెలంగాణ: పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ గా ఆశీర్వదించి గెలిపిస్తే గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని కాంగ్రెస్ పార్టీ నాయకులు , బిజెపి నాయకులు బలపరిచిన సర్పంచ్ గా అడ్డగూడూరు స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థి కడారి ఉపేంద్ర రమేష్ అన్నారు. అడ్డగూడూరులో శనివారం ఎన్నికల ప్రచారం జోరుగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ వీధుల్లో తిరుగుతూ ఓటర్ల ఇంటి వద్దకు వెళ్లి సర్పంచిగా తను ఎన్నుకోవాలని అభ్యర్థించారు. గ్రామంలో ఉన్నటువంటి ప్రధాన సమస్యలు కోతుల బెడదను , కుక్కల బెడద తీరాలంటే నాకు ఓటు వేసి గెలిపిస్తే నా సొంత ఖర్చులతో ఈ సమస్యలను పరిష్కరిస్తానని అన్నారు. డ్రైనేజీ సమస్యలను , వీధి దీపాలు , పెన్షన్లు రాని వాళ్లకు పెన్షన్లు కూడా వచ్చేలా చేస్తామన్నారు. దెబ్బతిన్న బీటీ రోడ్లకు నిధులు మంజూరు చేయించి నూతన రోడ్లు వేయిస్తామని హామీ ఇచ్చారు . మీ అమూల్యమైన ఓటును ఉంగరం గుర్తుకు వేసి ఆశీర్వదించి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గూడెపు పాండు , గూడెపు నాగరాజు , మారిశెట్టి మల్లేష్ , బిజెపి నాయకులు కూరాకుల వెంకటేశ్వర్లు , నాగులపల్లి నరసయ్య, ఏనుగు బీరుమల్లు , వార్డు సభ్యులు మత్స్యగిరి , మహిళలు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆశీర్వదించి అవకాశం ఇవ్వండి.. అభివృద్ధి చేసి చూపిస్తా



అడ్డగూడూర్ :అమృత్ తెలంగాణ: ఆశీర్వదించి ఒక్క అవకాశం ఇవ్వండి గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని అడ్డగూడూరు లో బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి గా తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ ఆశీస్సులతో, బిఆర్ఎస్ పార్టీ నాయకులు బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి పూజారి వనజ సైదులు గౌడ్ అన్నారు. గ్రామంలో శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తనను ఎన్నికల్లో గెలిపిస్తే అడ్డ గూడూరు గ్రామంలో ముందుగా కోతుల సమస్య , కుక్కల పెడదా లేకుండా చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామంలో డ్రైనేజీ , సీసీ రోడ్లు ,వీధిలైట్లు వేయిస్తానని అన్నారు. గ్రామ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తానని అన్నారు. గ్రామపంచాయతీ నిధులు గ్రామ అభివృద్ధికి ఉపయోగపడేలా నిర్వర్తిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, మాజీ ఎంపీటీసీ పూలపల్లి జనార్దన్ రెడ్డి, దాసరి బాలరాజు, గ్రామ శాఖ అధ్యక్షులు నాగులపల్లి దేవగిరి, సోమిరెడ్డి పురుషోత్తం రెడ్డి, బాబు మహాజన్, తుప్పతి మల్లయ్య, పయ్యావుల మహేష్, బాల్యంల అరవిందు, బాల్యంల రామకృష్ణ, వార్డు సభ్యులు కంచి మచ్చ గిరి, లోకేష్, పూజారి నాగరాజు, సురేష్, బాల్యంల అవినాష్, పయ్యావుల మత్స్యగిరి, గోదలి ధనమ్మ, మహిళలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల కోసం పనిచేసే నాయకులను ఎన్నుకోవాలి: జూలకంటి

మిర్యాలగూడ :అమృత్ తెలంగాణ: నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యల పరిష్కారం కోసం పనిచేసే నాయకులను సర్పంచ్ ఎన్నికలలో ఎన్నుకోవాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి పిలుపునిచ్చారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం సీపీఐ(ఎం) అభ్యర్థులు నిరంతరం ఉద్యమాలు నిర్వహిస్తున్నారనిచ, ప్రజా సేవకులుగా నిలిచే సీపీఐ(ఎం) అభ్యర్థులను సర్పంచి ఎన్నికల్లో గెలిపించాలని కోరారు. ఆయా గ్రామాలలో సీపీఐ(ఎం) పోటీ చేస్తుందని, ప్రజల కోసం పనిచేసే సీపీఐ(ఎం) నాయకులను గెలిపించాలని కోరారు. అదేవిధంగా సీపీఐ(ఎం) మద్దతుతో నిలిచిన అభ్యర్థులను గెలిపించి ప్రజలు ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని కోరారు. డబ్బు మద్యానికి ప్రలోభాలకు గురై ఓటును అమ్ముకోకూడదని సూచించారు.

## ఎన్నికలను సమన్వయంతో విజయవంతంగా నిర్వహించాలి.జిల్లా కలెక్టర్: సత్య ప్రసాద్



జగిత్యాల అమృత్ తెలంగాణ డిసెంబర్ 13: జగిత్యాల జిల్లాలోరెండవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికల్లో విధులు నిర్వహించే ప్రతి అధికారి జాగ్రత్తగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ తెలిపారు. బీర్పూర్ మండలంలో జరగనున్న ఎన్నికల ఏర్పాట్లను శనివారం క్షేత్రస్థాయిలో పర్యటించి, ఎలక్షన్ మెటీరియల్ పంపిణీని పరిశీలించారు. ఈ పర్యటనలో జడ్పీ సీఈవో గౌతం రెడ్డి, జగిత్యాల ఆర్డీవో మధు సూదన్, నోడల్ ఆఫీసర్ మదన్ మోహన్ కూడా పాల్గొన్నారు. ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేందుకు అధికారులకు సూచనలు జారీ చేశారు.

## ఉపాధ్యాయ వృత్తి నుండి సర్పంచ్ గా విజయం



కోరుట్ల రూరల్ అమృత్ తెలంగాణ డిసెంబర్ 13: జగిత్యాల జిల్లా కోరుట్ల మండలం అయిలాపూర్ గ్రామంలో ద్యావన పెల్లి రామకృష్ణ ఉన్నత చదువులు చదివి, ప్రైవేట్ ఉపాధ్యాయుడిగా పనిచేసి, ఇప్పుడు సర్పంచ్‌గా భారీ విజయం సాధించారు. గత ఎన్నికల్లో వార్డు సభ్యుడిగా గెలిచిన ఆయన, తాజాగా జరిగిన పంచాయతీ ఎన్నికల్లో 571 ఓట్ల మెజారిటీతో సర్పంచ్‌గా ఎన్నికయ్యారు.

వరుసగా వార్డు సభ్యుడిగా, సర్పంచ్‌గా గెలుపొందిన రామకృష్ణను గ్రామస్తులు అభినందిస్తున్నారు. ఆయన గెలుపుతో గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు.

## తలమడుగు మండలంలోని బరంపూర్ సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో DCCB చైర్మన్ అడ్డి బోజారెడ్డితో.కలిసి పాల్గొన్న బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ఆడే గజేందర్......

అమృత్ తెలంగాణ ఇచ్చోడ న్యూస్ తలమడుగు మండలంలోని బరంపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరచి అభ్యర్థి సీడం లక్ష్మణ్ తరుపున ప్రచారంలో పాల్గొని వారు మాట్లాడుతూ ప్రతి ఇంటికి కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలు చేరేలా పనిచేయాలన్న బాధ్యతను గుర్తుచేశారు అభ్యర్థి (కత్తెర) గుర్తు పై ఓటు వేసి లక్ష్మణ్ గారిని భారీ మెజార్టీతో గెలిపించాలని గ్రామస్తులను ఆయన అన్నారు వారి వెంట మాజీ జడ్పిటిసి సభ్యులు గోక గణేష్ రెడ్డి,బొల్లారపూ బాపన్న,మండలఅధ్యక్షులు కళ్యాణం లక్ష్మీ రాజేశ్వర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు.వెంకన్నయాదవ్, ప్రతాప్ గ్రామస్తులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.లి

## రోడ్డు ప్రమాదంలో ఆవు మృతి....



: రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఆవు దృశ్యం





అవును ఢీ కొట్టిన వాహనాలు

నిర్మల్ జిల్లా నర్సాపూర్ జి డిసెంబర్ 13 అమృత్ తెలంగాణ నర్సాపూర్ జి కి చెందిన సయ్యద్ మునిర్ అరాలి యొక్క ఆవు ఎన్ఐ 61 రోడ్డు పక్కన ఉండగా అంతలో నిర్మల్ నుండి బైంసా వైపు వెళ్తున్న టాటా ఏసీ ట్రాలీ డ్రైవర్ పటం జునాద్, తన వాహనాన్ని అతివేగంగా నిర్లక్ష్యంగా నడుపుతూ ఆవును ఢీకొట్టగా క్రింద పడిపోయినది అంతలో అదే డైరెక్షన్ లో వస్తున్న లారీ డ్రైవర్ తన లారీని అట్టి ఆవు పై నుండి పోగా ఆవు అక్కడకక్కడే మరణించినదని సయ్యద్ మునిర్ అలీ పోలీస్ స్టేషన్ నర్సాపూర్ జి అందు దరఖాస్తు ఇవ్వగా ఎస్సై గణేష్ కేసు నమోదు చేసి విచారణ చేపట్టినారు.

## కట్టంగూర్ సర్పంచ్ గా గెలిచిన ముక్కాముల శ్యామల శేఖర్

కట్టంగూర్ : కట్టంగూరు మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గా కాంగ్రెస్ పార్టీ రెబల్ అభ్యర్థిగా ముక్కాముల శ్యామల శేఖర్ 689 ఓట్ల భారీ మెజార్టీతో గెలుపొందారు. శనివారం నవ తెలంగాణతో ప్రత్యేకంగా మాట్లాడారు. ప్రజలు తనపై నమ్మకంతో ఓటు వేసి గెలిపించారని, ఆ నమ్మకాన్ని నిలబెట్టుకుని గ్రామాన్ని అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని చెప్పారు. తన గెలుపు కొరకు కృషిచేసిన ప్రతి కార్యకర్తకు తనకు ఓటు వేసి గెలిపించిన ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. 14 మంది వార్డు సభ్యులు గెలుపొందారు. 1వవార్డు సభ్యునిగా కళ్లెం నాగేశ్వరరావు, 2వ వార్డు సభ్యుడిగా ఏనుగు సైదులు, 3వ వార్డు సభ్యుడిగా అయితగోని సైదులు,4వవార్డు సభ్యులుగా ఏకుల సుజాత,5వ వార్డు సభ్యులు గా శ్రీరామ్ సంధ్య,6వ వార్డు సభ్యులుగా జెల్లా లావణ్య,7వ వార్డు సభ్యులుగా బొమ్మగాని మహేష్,8వ వార్డుసభ్యులుగా గుండు రాంబాబు, 9వ వార్డు సభ్యులుగా చిక్కుళ్ళ శివాని,10వ వార్డు సభ్యులుగా ఐతగోని సైదమ్మ, 11వ వార్డు సభ్యులుగా కానుగు శ్రీను, 12వ వార్డు సభ్యులుగా మైనం ఉమా,13 వ వార్డు సభ్యులుగా యర్కల శశిధర్ ,14వ వార్డు సభ్యులుగా పురకం శ్రీను గెలుపొందారు.

# కామ్రేడ్లను కలుపుకొనిపోవడం మా బాధ్యత: మంత్రి జూపల్లి



వనపర్తి :అమృత్ తెలంగాణ: కామ్రేడ్ లను కలుపుకోవడం మా బాధ్యత అని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. వనపర్తి జిల్లా పానగల్ మండలం రేమద్దుల గ్రామంలో కాంగ్రెస్, సీపీఐ(ఎం) ఉమ్మడి అభ్యర్థి రేగి చెట్టు నిరంజన్ అభ్యర్థిత్వాన్ని బలపరుస్తూ శనివారం రేమద్దుల గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్, సీపీఐ(ఎం) నిర్వహించిన ఈ ప్రచారంలో ముఖ్యఅతిథిగా మంత్రి జూపల్లి కృష్ణారావు పాల్గొని మాట్లాడారు. సమాజంలో ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ ప్రజా విజయాల కోసం పనిచేసే కామ్రేడ్ లను ఎన్నికల సందర్భంగా కలుపుకుపోవడం తమ బాధ్యత అని మంత్రి జూపల్లి కృష్ణారావు వ్యాఖ్యానించారు.

తాను రాజకీయాల్లోకి వచ్చిన సందర్భంగా ఇంట్లో ఉన్న పరిస్థితుల దృష్ట్యా ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొని రాజకీయంగా ఎదిగానని అన్నారు. పలు సందర్భాల్లో సీపీఐ(ఎం) జిల్లా నాయకత్వం తనకు మద్దతు ప్రకటించి అండగా నిలిచారని తెలిపారు. అలాంటిది ప్రస్తుత సర్పంచ్ ఎన్నికల్లో రేమద్దుల గ్రామపంచాయతీకి ఉమ్మడి అభ్యర్థిగా రేగి చెట్టు నిరంజన్ నిలబెట్టి కాంగ్రెస్ పార్టీ సపోర్టుతో భారీ మెజార్టీని అందించాలని ఆకాంక్షిస్తున్నానని తెలిపారు. స్థానిక నాయకుల్లో కొంత వ్యతిరేకత అసహనం ఉన్నప్పటికీ, రాజకీయంగా తీసుకున్న పార్టీ నిర్ణయాలను, ఇతర సామాజిక అంశాలను దృష్టిలో పెట్టుకొని సీపీఐ(ఎం) అభ్యర్థిని అఖండ మెజారిటీతో గెలిపించే బాధ్యత తాను తీసుకుంటున్నానని తెలిపారు.

స్థానికంగా సీపీఐ(ఎం)కు ఉన్న బలాబలాలను పరిశీలించినప్పుడు సీపీఐ(ఎం) అభ్యర్థి నిరంజన్ ఇప్పటికే గెలిచారని భావిస్తున్నానని చెప్పారు. నాటి రాజకీయాలకు నేటి రాజకీయాలకు అర్థాలు మారాయని అభిప్రాయపడ్డారు. అప్పట్లో వ్యక్తులు సామాజిక అంశాలు కోసంగా ఎంతో ప్రాధాన్యత్వం ఉన్న రాజకీయ అంశాలు నేడు డబ్బు వ్యక్తుల పరంగా మారిపోయాయని తెలిపారు. 1990లో తాను రాజకీయ రంగ ప్రవేశం చేసినప్పుడు సెంటు గుంట కృష్ణ జలాలతో పంట అనే నినాదంతో ముందుకు వచ్చానని తెలిపారు. ఇదే రేమద్దులలో స్థానిక సమస్యలపై ఎన్నో రోజులు ఉద్యమాలు నిర్మించి, చివరికి రైతుల సమస్యలపై జైలుకు వెళ్లాల్సిన దుస్థితి ఏర్పడినా.. వెనకడుగు వేయలేదని మంత్రి చెప్పారు. కాబట్టి రాజకీయాలకతీతంగా సీపీఐ(ఎం) అభ్యర్థిత్వాన్ని కాంగ్రెస్ బలపరిచిన నాయకుడిని సర్పంచి స్థానానికి భారీ మెజారిటీని ఇచ్చి ఎన్నుకోవాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా గుర్తు చేశారు.

తాను రాజకీయాలకు వచ్చిన నాటి నుంచి ఎన్టీ రామారావు, చంద్రబాబు, వైఎస్ రాజశేఖర్ రెడ్డిల హయాంలోనూ తాను ప్రజా సమస్యలపై ఎన్నడూ రాజీ పడలేదని చెప్పారు. కృష్ణా జలాల తరలింపుతో పాటు ఆంధ్ర ప్రజలకు ఇంటి వ్యవసాయ మోటార్లకు కరెంటు బిల్లుల్లో రాయితీ ఇచ్చిన అప్పటి ప్రభుత్వం కేవలం తెలంగాణ రైతులనే ఎందుకు ఇబ్బంది పెడుతుందని ప్రశ్నించానని గుర్తు చేశారు. దానివల్లే జైలు జీవితం గడపాల్సిన పరిస్థితి ఏర్పడిందని చెప్పారు. అంతటితో ఆగక ఆనాడు సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో చేపట్టిన ప్రతి ఉద్యమానికి తన సపోర్టు అందించానని తెలిపారు. ప్రస్తుతం కూడా అదే స్థాయిలో తమ క్యాడర్ సీపీఐ(ఎం)కు మద్దతుగా నిలుస్తూ.. అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని హామీని ఇచ్చారు. తాను విలువలతో కూడిన రాజకీయాలే ఎప్పుడూ చేస్తుంటానని అన్నారు. గతంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి, చంద్రబాబు లకే తాను బెదరలేదని, ప్రస్తుతం అక్కడక్కడ తెలంగాణ రాష్ట్రం రావడానికి కారణమైన ముఖ్యుల్లో ఒకరినైన తనను కించపరుస్తూ అవమాన పరుస్తూ చేసే ఆరోపణలు తాను ఎన్నటికీ లెక్కచేయనని ఘాటుగా సమాధానం ఇచ్చారు.

రేమద్దులకు సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో గతంలో చేసిన అభివృద్ధితోపాటు ప్రస్తుతం పెండింగ్లో ఉన్న తాగునీరు రోడ్ల సమస్యలు సిసి రోడ్ల ఏర్పాటు డ్రైనేజీలు ఇతర అంశాలన్నింటినీ తాను ప్రత్యేక శ్రద్ధ పెట్టి అన్నింటినీ పరిష్కరిస్తానని గ్రామస్తులకు హామీని ఇచ్చారు. నిరంజన్ ను భారీ మెజార్టీతో గెలిపించడమే తనకు మీరిచ్చే కానుక అని చెప్పారు. అంతకుముందు సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి జబ్బార్, సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు కిల్లే గోపాల్, సీపీఐ(ఎం) సర్పంచ్ అభ్యర్థి ఎర్రగు చెట్టు నిరంజన్ మాట్లాడుతూ.. గతంలో సాధించిన విజయాల కన్నా నేడు గ్రామానికి చాలా సమస్యలు ఉన్నాయని అన్నారు.

వాటి పరిష్కారం కోసం మంత్రి సహకారంతో కృషి చేస్తూ అన్నింటినీ పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ప్రధానంగా గత పోరాటాల స్ఫూర్తిని అందిపుచ్చుకొని నేడున్న సీసీ రోడ్లు, డ్రైనేజీ, తాగునీటి సరఫరా, గ్రామాల్లో రైతులకు అవసరమైన సాగునీటి కాలువల ఆవశ్యకత అన్నింటి పైన దృష్టి సారించి మంత్రి పరిష్కరించాలని ఈ సందర్భంగా కోరారు. ఈ బహిరంగ సభకు సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జి వెంకటయ్య అధ్యక్షత వహించగా ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం), కాంగ్రెస్ మండల నాయకులు పాల్గొన్నారు.

# అధికార పార్టీ అభ్యర్థులను గెలిపించండి: ఎమ్మెల్యే వంశీకృష్ణ



ఉప్పునుంతల :అమృత్ తెలంగాణ: ఉప్పునుంతల మండలంలో మూడో విడత స్థానిక ఎన్నికల నేపథ్యంలో శనివారం ఎమ్మెల్యే, డా. చిక్కుడు వంశీకృష్ణ మండల పరిధిలో సుడిగాలి పర్యటన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మర్రిపల్లిలో దేశెట్టి రామచంద్రయ్యా, ఉప్పరపల్లిలో విజయలక్ష్మి, మామిళ్ళపల్లి లో మొకురాల మోహన్ గౌడ్, లక్ష్మాపూర్లో పానుగంటి వెంకటయ్య, పెద్దాపూర్ తొల్ల తిరుపతయ్య, మొల్గర బయ్యపు జ్యోతిరెడ్డి, జప్తి సదగోడు మధ్యల అరుణ, తిర్మలాపూర్ బరిగెల శ్రీకాంత్, కొరటికల్ జగతమ్మ, తిప్పాపూర్ మహేష్, రాయిచెడు తొల్ల లలిత, పురీయా నాయక్ తండా, పెనిమిల్ల, సి బి తాండ, గువ్వలోని పల్లి, లాతిపూర్, ఇరత్వని పల్లి, అయ్యవారి పల్లి గ్రామాల్లో అధికారపార్టీ అభ్యర్థులను గెలిపించాలని ఎన్నికల ప్రచారంలో ఓటర్ల ను ఆయన కోరారు. ప్రజా ప్రభుత్వం అధికారంలో ఉన్నన్ని రోజులు పల్లెల్లో ప్రజలకు అన్ని సంక్షేమ పథకాలు అందుతాయని ఆయన తెలిపారు. ఉప్పునుంతల మండలంలోని రాయిచెడు గ్రామంలో 2600 మంది విద్యార్థులు చదువుకోవడానికి వీలుగా 200 కోట్లతో నిర్మించనున్న ఇంటిగ్రేటెడ్ ఇంటర్ నేషనల్ స్కూల్ కూడా టెండర్లు ప్రారంభం అయ్యాయి. అతి త్వరలో పనులను ప్రారంభం చేయనున్నట్లు ఆయన తెలిపారు. ప్రతి గ్రామంలో విడతల వారిగా నిర్మాణాలు చేపడుతున్న ఇందిరమ్మ ఇళ్లకు అధికార పార్టీ అభ్యర్థులను గెలిపించుకుంటే అదనంగా మరో 20 నుండి 50 ఇళ్లను ఒక్కో గ్రామానికి మంజూరు చెయ్యనున్నట్లు ఆయన తెలిపారు.గ్రామాల్లో కావలసిన ప్రతి పనిని సర్పంచుల ద్వారా పూర్తి చేస్తామని అందుకే అధికార పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ఆయన స్పష్టం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కట్ట అనంతరెడ్డి, మామిళ్ళ పార్టీ ఆలయ చైర్మెన్ వేముల నర్సింహ రావు,మాజీ జడ్పీటీసీ అనంత ప్రతాప్ రెడ్డి,సీనియర్ నాయకులు నరసింహ రెడ్డి,ఆయా గ్రామాలకు చెందిన సర్పంచ్ అభ్యర్థులు,వార్డు అభ్యర్థులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రైతులను మోసం చేసి మళ్లీ వస్తున్నారు



బల్మూరు :అమృత్ తెలంగాణ: మండల కేంద్రంలోని కొందరు రైతులను మోసం చేసినోళ్లే ఒక్కటయి కూటమి అంటూ మళ్లీ ఓట్లు అడగ వస్తున్నారని అటువంటి వాళ్లను ప్రజలు నమ్మరని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. శుక్రవారం అర్ధరాత్రి స్థానిక గాంధీ చౌరస్తా వద్ద జరిగిన ఎన్నికల ప్రచారంలో పాల్గొని ఆయన మాట్లాడారు. ఊరుకు ఊరే పోతుందని రైతులందరి పొలాలు పోతున్నాయని ఇప్పుడు ఎన్నికల సమయంలో చెప్పుకుంటున్నారు. కానీ అది వాస్తవం కాదని అన్నారు. గతంలో రిజర్వాయర్ మీరు కాదా ఇక్కడికి తెచ్చింది అని ప్రశ్నించారు. ప్రస్తుతం ఎన్నికల్లో గెలిచేందుకు ప్రజలను గందరగోల పరుస్తున్నారని ప్రజలు ఇది గమనిస్తున్నారని అన్నారు. అచ్చంపేటనియోజకవర్గంలోని ప్రతి మండలంలో గ్రామంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో అభివృద్ధి పనులు పూర్తిస్థాయిలో చేపడతానని హామీ ఇచ్చారు. అధికార కాంగ్రెస్ పార్టీ బల్మూరులో బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి వలిగే తిరుపతమ్మ వెంకటయ్యను సర్పంచిగా గెలిపించుకోవాలని అన్నారు. గ్రామంలో అభివృద్ధి పనులు త్వరలో చేపడతామని ఎవరు ఎన్ని చెప్పినా గ్రామ అభివృద్ధి మాత్రం జరుగుతుందని అన్నారు. మాజీ ఎంపీటీసీ ఖదీర్ మాట్లాడుతూ గతంలో ఉన్నవారు గ్రామంలో ఎలాంటి అభివృద్ధి పనులు చేయలేదని ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయని అన్నారు. మరోసారి వారికి ఓట్లు వేసి గెలిపించినట్లయితే గ్రామపంచాయతీని కాజేస్తారని అన్నారు. అందుకే కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించుకుందామని అన్నారు. ఊరేగింపు అనంతరం బహిరంగ సభ లో సర్పంచ్ అభ్యర్థి వలిగే తిరుపతమ్మ, కాంగ్రెస్ మండల అధ్యక్షులు వెంకటరెడ్డి వెంకటయ్య స్థానిక కాంగ్రెస్ నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

# రెండవ విడత పంచాయితీ ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి

సారంగాపూర్ అమృత్ తెలంగాణ: మండలంలోని 32 గ్రామ పంచాయతీ లకు గాను 4 గ్రామాల్లో సర్పంచులు ఏకగ్రీవం అయ్యారు. 28 గ్రామాల్లో పురుషులు 18 ,359,స్త్రీ లు 21,156.ఇతరులు 1 .మొత్తం 39516 మంది ఓటర్లు గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లో ఓటును వినియోగించనున్నారు. రెండవ విడత సాధారణ ఎన్నికలకు అన్ని ఏర్పాటు చేసినట్లు శనివారం మండల ఎన్నికల అధికారి ఎంపీడీవో లక్ష్మీ కాంతారావు తెలిపారు. మండల కేంద్రంలో మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రం లో 250 పోలింగ్ స్టేషన్ లకు పి.ఓ, ఒపి.ఓ లకు ఎన్నికల సామాగ్రి బ్యాలెట్ బాక్స్, పేపర్స్,ఇంక్ బాటిల్,ఓటర్ లిస్టు,కంపాడ్ మెంట్ బాక్స్ లను అంతజేశారు. అంతరం ఎన్నికల సిబ్బంది పోలింగ్




స్టేషన్ లకు తరలి వెళ్లారు. ఆదివారం ఉదయం 7గంటల నుంచి పోలింగ్ ప్రారంభమై మధ్యాహ్నం 1గంట వరకు కొనసాగుతుంది. మధ్యాహ్నం 2గంటల నుంచి ఓట్ల లెక్కింపు తర్వాత ఫలితాలు ఉంటుందని వెలిపారు. ఈ ఎన్నికలకు 250 పోలింగ్ స్టేషన్ కు 28 ఆర్.ఓ లు,250 పి ఓ లు300 మంది ఓపిఓ లు,ముగ్గురు జోనల్ అధికారులు,10 మంది రూట్ ఆఫీసర్, ఐదుగురు మైక్రో అబ్జర్వర్స్,వెబ్ కెమెరా ఆపరేటర్స్ సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారని వెల్లడించారు. ఈ ఏర్పాట్లు మండల ఉన్నత అధికారులు తహశీల్దార్ సంధ్యారాణి, ఎంపి ఓ అమీర్ ఖాన్ ప్రత్యేక అధికారి బాలిగ్ అహ్మద్, ఏవో వికార్ అహ్మద్ లు పర్యవేక్షించారు.

# రెండవ విడత జీపీ ఎన్నికలకు భారీ బందోబస్తు: ఎస్పీ జానకి షర్మిల




ముధోల్ : అమృత్ తెలంగాణ: నిర్మల్ జిల్లాలో డిసెంబర్ 14న జరగనున్న రెండవ విడత పంచాయతీ ఎన్నికలకు పోలీస్ శాఖ పగడ్బందీ గా బందోబస్తు ఏర్పాటు చేసినట్లు నిర్మల్ జిల్లా ఎస్పీ జానకి షర్మిల తెలిపారు. ముధోల్ సర్కిల్ పోలీస్ స్టేషన్ లో రెండవ విడత పంచాయతీ ఎన్నికలకు సంబంధించిన బందోబస్తు ఏర్పాట్లపై శనివారం జిల్లా ఎస్పీ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎన్నికల సందర్భంగా పోలింగ్ కేంద్రం వద్ద నిర్వహించాల్సిన బందోబస్తు, పెట్రోలింగ్ టీమ్ ల ఏర్పాటు , తదితర వాటిపై ఎస్పీ పోలిసులకు పలు సూచనలు, సలహాలు తెలియజేశారు. ఆనంతరం ఎస్పీ విలేకరులతో మాట్లాడారు. ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించడానికి నిర్మల్ పోలీసులు అన్ని బందోబస్తు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో గట్టి బందోబస్తు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈసమావేశంలో భైంసా అడిషనల్ ఎస్పీ రాజేష్ మీనా,ముధోల్ సిఐ మల్లేష్, భైంసా రూరల్ సిఐ నైలు, బాసర సిఐ సాయి కూమార్, ముధోల్ ఎస్ఐ బిట్ల పెర్సిస్, లోకేశ్వరం ఎస్ఐ గుమ్ముల అశోక్, కుంటాల ఎస్ఐ అశోక్,తానుర్ ఎస్ఐ నవనీత్, తదితరులు పాల్గొన్నారు.

# భార్య వార్డు మెంబర్, భర్త ఉప సర్పంచ్



జన్నారం :అమృత్ తెలంగాణ: మండలంలోని టీజీ పల్లె గ్రామంలో భార్యాభర్తలు వార్డు సభ్యులుగా గెలిచి, భర్త ఉపసర్పంచ్ అయ్యాడు. డిజి పల్లె గ్రామపంచాయతీకి జరిగిన ఎన్నికల్లో భర్త మాడిశెట్టి విలాస్ ఏడవ వార్డ్ లో భార్య మాడిశెట్టి మౌనిక ఐదో వార్డుకు పోటీ చేసి గెలిచారు. దీంతో గెలిచినవాడు సభ్యులంతా కలిసి భర్త మాడిశెట్టి విలాస్ ను ఉపసర్పంచ్గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వారికి సర్పంచ్ వార్డు సభ్యులు గ్రామస్తులు అభినందనలు తెలిపారు. ఉప సర్పంచ్ బిసి వర్గానికి చెందిన వాడు కావడంతో బీసీ మండల నాయకులు వారికి అభినందనలు తెలిపారు.

# మాలపాడు నూతన సర్పంచ్ కు ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ సన్మానం



సదాశివపేట : అమృత్ తెలంగాణ: సదాశివపేట మండలంలోని మాలపాడు గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ తరపున నూతనంగా సర్పంచ్గా గెలుపొందిన దేవుని సంతోష్ గౌడ్ను ఎమ్మెల్యే చింత ప్రభాకర్ క్యాంప్ కార్యాలయంలో శాలువా వేసి పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాలపాడు సర్పంచ్ దేవుని సంతోష్ గౌడ్ మాట్లాడుతూ.. ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ఆశీస్సులు, మాలపాడు గ్రామ ప్రజల మద్దతుతో సర్పంచ్గా గెలుపొందినందుకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే చింత ప్రభాకర్ సహకారంతో గ్రామాన్ని మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ రాజన్నల మొగులయ్య, వార్డు సభ్యులు కలీం, ప్రభు, పులమ్మ, రవి గౌడ్, మాజీ సర్పంచ్ కృష్ణతో పాటు మల్లేశం, అంసమ్మ, శేఖర్, దస్తగిరి, మానయ్య, మోహన్, యాదయ్య, శేఖర్, ప్రవీణ్, దత్తు తదితరులు పాల్గొన్నారు.

# తంగడపల్లి ఉపసర్పంచ్గా ఇప్పపల్లి రాజు ఎన్నిక



సదాశివపేట :అమృత్ తెలంగాణ: సదాశివపేట మండలంలోని తంగడపల్లి గ్రామంలో జరిగిన గ్రాంపంచాయతీ ఎన్నికల అనంతరం, 10కి 10 వార్డులలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించింది. ఈ సందర్భంగా వార్డు సభ్యులు ఏకగ్రీవంగా ఇప్పపల్లి రాజును ఉపసర్పంచ్గా ఎన్నుకున్నారు. ఉపసర్పంచ్గా ఎన్నికైన ఇప్పపల్లి రాజు మాట్లాడుతూ.. గత 40 సంవత్సరాలుగా తంగడపల్లి ఆరవ వార్డులో టిడిపి, బిఆర్ఎస్ పార్టీలే ఆధిపత్యం కలిగి ఉన్నప్పటికీ, కాంగ్రెస్ పార్టీకి ఈసారి ప్రజలు న్యాయం చేసి విజయం సాధించిపెట్టారని తెలిపారు. మొదటిసారిగా ఆరవ వార్డులో కాంగ్రెస్ జెండాను తానే ఎగరవేయడం గర్వంగా ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటాపురం రాములు, వడ్ల నాగేష్, ఇప్పపల్లి జగదీశ్వర్, నాయికోటి రాజు తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ స్టేషన్లకు తరలిన ఎన్నికల సిబ్బంది



తొగుట :అమృత్ తెలంగాణ: గ్రామపంచాయతీ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసామని ఎంపీడీవో జి. నాగేశ్వర్ తెలిపారు. శనివారం రెండో దప గ్రామపంచాయతీ ఎన్నికలలో భాగంగా మండలంలోని 17 గ్రామ పంచాయతీల కు 58 మంది సర్పంచ్ అభ్యర్థులు పోటీలో ఉన్నారని అన్నారు. 152 వార్డులకు 330 మంది వార్డు సభ్యులు పోటీలో నిలిచారని చెప్పారు. ఎన్నికలు ముగిసిన అనంతరం కౌంటింగ్ కోసం ప్రత్యేక ఏర్పా ట్లు చేశామని అన్నారు. మైక్రో అబ్జర్వర్ 4, వెబ్ కాస్టింగ్ 3, 3 జోన్లు, 6 రుట్లను ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. వెంకట్రావు పేట, పెద్ద మాసాన్ పల్లి, గుడికందుల, కాన్గల్ 4 క్రిటికల్ గ్రామాలలో ప్రత్యేక నిగా బందోబస్తు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఆయా గ్రామాలకు ప్రత్యేక ఎస్కార్ట్ ద్వారా సిబ్బందిని ఎన్నికల సామాగ్రిని తరలించామని అన్నారు. మండల కేంద్రమైన తొగుటలో 2425 మంది అత్యధికంగా ఓటర్లు ఉండగా, ఎల్ బంజేరు పల్లిలో 346 మంది ఓటర్లు ఉన్నారు.

తొలి సరిగా వార్డులకు ఎన్నికలు..

మండలంలోని చందాపూర్ గ్రామపంచాయతీలో వార్డులకు తొలిసారిగా ఎన్నికలు నిర్వహిస్తున్నా రు. వెంకట్రావుపేట గ్రామపంచాయతీ నుండి 1995 చందా పూర్ గ్రామ పంచాయతీ విడి పోయింది. 8 వార్డులతో నూతన గ్రామ పంచాయ తీ ఏర్పడింది. గత 30 సంవత్సరాల నుండి వార్డు సభ్యులను గ్రామస్థుల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తొలిసారిగా వార్డు సభ్యులను ఓటు వేసి ఎన్నుకోవడం ఇదే మొదటిసారి కావడం విశేషం. ఇందులో 2 వార్డులలో ఒక్కొక్కరు నామి నేషన్ వేయడం ద్వారా ఏకగ్రీవమయ్యాయి. మిగ తా 6 వార్డులకు మొదటిసారిగా ఎన్నికలు నిర్వ హిస్తున్నారు.

# ఎన్నికల విధులు సక్రమంగా నిర్వహించకపోతే చర్యలు: కలెక్టర్



చిన్నకోడూరు.అమృత్ తెలంగాణ: ఎన్నికల విధులు సక్రమంగా నిర్వహించకుంటే శాఖపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ హైమావతి హెచ్చరించారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఎన్నికల సామాగ్రి పంపిణీ కార్యక్రమానికి హాజరై మాట్లాడారు. ఎన్నికల సామాగ్రి పంపిణీ కార్యక్రమంలో ఎంపీడీవో జనార్ధన్ విఫలమయ్యారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల డ్యూటీలు ఎవరు సక్రమంగా నిర్వహించకుంటే వారిని విధుల నుండి సస్పెండ్ చేస్తామని హెచ్చరించారు. గ్రామపంచాయతీ ఎన్నికల్లో గెలిచిన వార్డు సభ్యులను ఉప సర్పంచ్ ఎన్నిక జరిగే వరకు బయటకు వదలకూడదని పోలీసుల ఆధీనంలో ఉంచాలని, ఎన్నికల అధికారులకు సూచించారు.ఎన్నికలు సజావుగా సాగడానికి అధికారులు సహకరించాలని కోరారు. ఎన్నికల నిర్వహణలో ఉన్న అధికారులకు ఆయా గ్రామపంచాయతీ కార్యదర్శులు

చూసుకోవాలని సూచించారు. ఎన్నికల డ్యూటీలో ఉన్న అధికారులకు ఎలాంటి అసౌకర్యాలు కలిగిన పంచాయతీ కార్యదర్శులదే బాధ్యత అని హెచ్చరించారు. మా అధికారులు నిర్వహణ కార్యక్రమంలో లోపాలు ఉన్నాయని వారి తరఫున నేను క్షమాపణ అడుగుతున్నానన్నారు.

# బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలి



పాలకుర్తి :అమృత్ తెలంగాణ: బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించి కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు గుణపాఠం చెప్పాలని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ప్రజలకు పిలుపునిచ్చారు. గ్రామపంచాయతీ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం మండలంలోని టీఎస్ కే తండా, దర్దేపల్లి గ్రామాలతో పాటు పలు గ్రామాల్లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దయాకర్ రావు మాట్లాడుతూ కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో రెండేళ్ల కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను వంచిందని తెలిపారు.ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో నిర్లక్ష్యం చేస్తుందని అన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేయలేని కాంగ్రెస్ ప్రభుత్వానికి స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓట్లు అడిగే అర్హత లేదని అన్నారు. ఇచ్చిన హామీలు అమలు చేసే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వానికి కనువిప్పు కావాలంటే బిఆర్ఎస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులను గెలిపించుకోవాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్, మాజీ ఎంపీపీ నల్ల నాగిరెడ్డి లతోపాటు ఆయా గ్రామాల సర్పంచ్ అభ్యర్థులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మండల ఓటరు మహాశయులకు ప్రత్యేక కృతజ్ఞతలు



గోవిందరావుపేట :అమృత్ తెలంగాణ: గ్రామపంచాయతీ స్థానిక సంస్థల ఎన్నికల్లో అనూహ్యమైన తీర్పు ఇచ్చి కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టిన మండల ఓటర్ మహాశయులకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ కృతజ్ఞతలు తెలిపారు. శనివారం మండల కేంద్రంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రనవుత్ సీతారాంనాయక్ ఆధ్వర్యంలో మండల ముఖ్య నాయకుల సమావేశం ఏర్పాటు చేయగా అట్టి సమావేశానికి ముఖ్య అతిథిగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ హాజరై మాట్లాడుతూ మండల కేంద్రంలో మొదటి సర్పంచి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయదుందుభి మోగించింది అని మండలంలోని 18 గ్రామ పంచాయతీ స్థానాల్లో 15 గ్రామ పంచాయతీలు కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకున్నందుకు సంతోషంగా ఉందని, కాంగ్రెస్ పార్టీ వెంట ప్రజలు మరొకసారి నిలబడి మండలంలో కాంగ్రెస్ పార్టీని గెలిపించిన ప్రజలందరికీ మరోమారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ముఖ్యంగా సర్పంచి ఎన్నికల మొదటి విడతలో భాగంగా గోవిందరావుపేట మండల 18 గ్రామ పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించగా అందులో చల్వాయి, కోటగడ్డ, రాఘవపట్నం, కర్లపల్లి మరియు ముత్తాపూర్ గ్రామాలకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు ఏకగ్రీవంగా సర్పంచులుగా నియమితులవగా, ఎన్నికల బరిలో 13 గ్రామ పంచాయతీలు నిలబడగా కాంగ్రెస్ పార్టీ వైపు ప్రజలు మొగ్గు చూపి, 10 గ్రామ పంచాయతీలను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుందన్నారు. అలాగే గ్రామాల్లో గ్రామ స్థానిక ఎన్నికల సందర్భముగా ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తాం అని, ప్రతి గ్రామంలో ప్రతి హామీని నెరవేర్చి, ప్రతి గ్రామానికి ప్రత్యేక నిధులతో గ్రామాన్ని అభివృద్ధి చేస్తాం అని అన్నారు.

# హిట్ బ్యూటీ నడుము నాభి అందాలతో మతి పోగొడుతోంది బాబోయ్



ఇచట వాహనాలు నిలుపరాదు సినిమాతో హీరోయిన్ గా పరిచయం అయిన అందాల ముద్దుగుమ్మ మీనాక్షి చౌదరి 2022 లో హిట్ 2 తో మంచి విజయాన్ని సొంతం చేసుకుంది. ప్రస్తుతం తమిళ సినిమాలో నటిస్తున్న ఈ అమ్మడు ముందు ముందు తెలుగు లో మరిన్ని సినిమాలు చేసే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఈ అందాల ముద్దుగుమ్మ 2018 సంవత్సరంలో ఫెమినా మిస్ ఇండియా గా ఎంపిక అయిన విషయం తెల్సిందే. అందాల పోటీల్లో విజేతలుగా నిలిచిన వారు ఎక్కువ శాతం హీరోయిన్స్ గా రాణించలేకపోయారు. కొద్ది మంది మాత్రమే బాలీవుడ్ లో సెటిల్ అయ్యారు. ఇప్పుడు వారిలో మీనాక్షి చౌదరి కూడా నిలిచింది. మీనాక్షి చౌదరి సినిమాల్లో అందాల విందు చేసినా చేయకున్నా సోషల్ మీడియాలో మాత్రం ఓ రేంజ్ లో అందాల విందు చేస్తూ ఉంటుంది. క్లీ వేజ్ షో మొదలుకుని థైస్ ఎక్స్ పోజ్ చేస్తూ నడుము నాభి అందాలను చూపించే వరకు అన్ని విషయాల్లో కూడా ఆమె ముందు ఉంటుంది అంటూ గత ఫొటోలు చూస్తే అర్థం అవుతుంది. తాజాగా మరోసారి మీనాక్షి ఈ ఫొటోలో నడుము నాభి అందాన్ని చూపిస్తూ కుర్రకారును రెచ్చగొడుతోంది. ఇక ఈ అమ్మడి యొక్క క్లీ వేజ్ షో కు మతిపోయినంత పని అవుతుంది అంటూ కామెంట్స్ వస్తున్నాయి. ఈ స్థాయిలో అందాల విందు చేస్తే బాలీవుడ్ లో భవిష్యత్తులో చక్రం తిప్పడం ఖాయం అంటూ మీనాక్షి చౌదరి గురించి నెటిజన్స్ అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# తమన్నాని ఇంకా వదలట్లేదు..!



బాలీవుడ్ యాక్షన్ హీరో అజయ్ దేవగన్ చేస్తున్న రైడ్ 2 సినిమాలో తమన్నా స్పెషల్ సాంగ్ చేసిందట. రెండు దశాబ్దాల తర్వాత కూడా తన ఫాం కొనసాగిస్తూ హంగామా చేస్తుంది మిల్కీ బ్యూటీ తమన్నా. అమ్మడు ఇప్పటికి కూడా వరుస సినిమాలు చేస్తూ ఫ్యాన్స్ ని అలరిస్తుంది. త్వరలో ఓదెల 2 తో తెలుగు ప్రేక్షకుల ముందుకు రాబోతున్న తమన్నా అటు బాలీవుడ్ లో కూడా అవకాశాలు అందుకుంటుంది. లేటెస్ట్ గా అమ్మడు బీ టౌన్ క్రేజీ సీక్వల్ లో స్పెషల్ సాంగ్ ఆఫర్ అందుకుందని టాక్. బాలీవుడ్ యాక్షన్ హీరో అజయ్ దేవగన్ చేస్తున్న రైడ్ 2 సినిమాలో తమన్నా స్పెషల్ సాంగ్ చేసిందట. డబ్బు తీసుకుని డేట్స్ ఇవ్వలేదంటూ హీరోపై నిర్మాణ సంస్థ ఫైర్ సౌత్ లో కూడా తమన్నా చాలా స్పెషల్ సాంగ్స్ చేసింది. స్టార్ హీరోయిన్ గా ఉంటూ ఐటం సాంగ్స్ చేసిన హీరోయిన్స్ లో తమన్నా ఎక్కువ క్రేజ్ తెచ్చుకుంది. అదే విధంగా ఇప్పటికీ బాలీవుడ్ లో తమన్నా స్పెషల్ సాంగ్స్ చేస్తుంది. అజయ్ దేవగన్ రైడ్ 2లో తమన్నా సాంగ్ స్పెషల్ ఎట్రాక్షన్ కాబోతుందని తెలుస్తుంది. ఐతే సినిమాలో ఈ సాంగ్ ను విజయ్ గంగూలి కంపోజ్ చేసినట్టు తెలుస్తుంది. తమన్నా చివరగా బాలీవుడ్ లో స్త్రీ 2 లో స్పెషల్ సాంగ్ చేసింది. రైడ్ 2 లో మరోసారి అమ్మడు తన సాంగ్ తో సర్ ప్రైజ్ చేయనుంది. రైడ్ సినిమా సూపర్ హిట్ అవ్వడంతో ఆ సినిమా సీక్వె తో మరో క్రేజీ అటెంప్ట్ చేస్తున్నారు మేకర్స్. ఈ సినిమాను రాజ్ కుమార్ గుప్తా డైరెక్ట్ చేశారు. సినిమా మే 1న రిలీజ్ ప్లాన్ చేశారు. రైడ్ సినిమాను తెలుగులో రవితేజ మిస్టర్ బచ్చన్ గా రీమేక్ చేశాడు. కానీ ఆ సినిమా తెలుగు ఆడియన్స్ ని మెప్పించలేకపోయింది. ఐతే రైడ్ 2 సినిమాను తెలుగులో రీమేక్ చేసే ఛాన్స్ లు ఉన్నాయా అంటే కష్టమే అన్నట్టు పరిస్థితులు కనబడుతున్నాయి. ఐతే రిలీజ్ తర్వాత నిజంగానే పాయింట్ బాగుంటే సినిమా చేసే ఛాన్స్ లు ఉండొచ్చు. ఇక కెరీర్ పరంగా తమన్నా మాత్రం వచ్చిన ఏ చిన్న ఛాన్స్ ని వదలట్లేదు. ఐతే కెరీర్ ఇలా ఉంటే అమ్మడు పర్సనల్ లైఫ్ లో రియల్ జోడీని ఫిక్స్ చేసుకుందని వార్తలు రాగా.. మళ్లీ వారి మధ్య దూరం పెరిగిందని టాక్. ఏది ఏమైనా 20 ఏళ్లుగా నటిగా తనను తాను ప్రూవ్ చేసుకుంటూ సక్సెస్ ఫుల్ కెరీర్ సాగిస్తుంది తమన్నా.

# సెల్ఫీ క్వీన్ ఊర్వశి భంగిమ కిల్లింగ్



ఇప్పుడు పసుపు రంగు బాడీ హగింగ్ డ్రెస్ ని తొడుక్కుని సెల్ఫీలకు ఫోజులిస్తూ కనిపించింది. నిరంతరం ఏదో ఒక ప్రత్యేక విషయంతో ఊర్వశి వార్తల్లో నిలుస్తోంది. ఇంతకుముందు వివాదాస్పద వ్యాఖ్యలతో లేదా ఐటమ్ నంబర్లతో వెబ్ లో చర్చగా మారింది. ఇటీవల వరుస ఫోటోషూట్లతో చర్చల్లోకొస్తోంది. తాజాగా ఊర్వశి రౌతేలా తన బిజీ షెడ్యూల్ నుండి కొంత సమయం తీసుకుని పేదలకు ఆహారం అందించే ఏర్పాటు చేయాలని నిర్ణయించుకుంది. ఆకలితో ఉన్నవారికి జిలేబీ వడ్డిస్తున్న వీడియోను తన ఇన్‌స్టాగ్రామ్ హ్యాండిల్‌లో పోస్ట్ చేసింది. ఊర్వశి భారీ సంఖ్యలో ప్రజలకు స్వీట్లు పంపిణీ చేసింది. ఇప్పుడు పసుపు రంగు బాడీ హగింగ్ డ్రెస్ ని తొడుక్కుని సెల్ఫీలకు ఫోజులిస్తూ కనిపించింది. ఊర్వశి నాభి అందాలను ఆవిష్కరించిన తీరు ఆకట్టుకోగా పలుచోట్ల ముత్యాలతో అలంకరణ మతులు చెడగొట్టింది. కెరీర్ మ్యాటర్ కి వస్తే.. డాకు మహారాజ్ విజయంతో ఊర్వశి ప్రస్తుతం మోస్ట్ అవైటెడ్ సీక్వెల్ వెల్కమ్ 3 తో బిజీగా ఉంది. అహ్మద్ ఖాన్ దర్శకత్వంలో రూపొందిస్తున్న ఈ ప్రాజెక్ట్‌లో అక్షయ్ కుమార్, రవీనా టాండన్, దిశా పటాని, సునీల్ శెట్టి, లారా దత్తా, బాబీ డియోల్, జాక్వెలిన్ ఫెర్నాండెజ్, పరేష్ రావల్, అర్షద్ వార్సీ, రాజ్‌పాల్ యాదవ్, జానీ లివర్, శ్రేయాస్ తల్పాడే, తుషార్ కపూర్ తదితరులు నటిస్తున్నారు. ఈ సిరీస్ లో మొదటి చిత్రం దీని తర్వాత 2015లో వెల్కమ్ బ్యాక్ వచ్చింది. దీనితో పాటు ఊర్వశి వివేక్ చౌహాన్ నటించనుంది.




# దేవకన్యలా.. మిత్రవిందగా.. బేబీ లుక్కు అదిరింది..



! అమ్ముడు హీరోయిన్ గా నటించిన ఫస్ట్ సినిమానే సూపర్ హిట్ అందుకుంది. షార్ట్ ఫిలిమ్స్ తో కెరీర్ మొదలు పెట్టి ఆ తర్వాత సినిమాల్లో సైడ్ రోల్స్ చేస్తూ బేబీతో హీరోయిన్ గా సూపర్ హిట్ అందుకున్న భామ వైష్ణవి చైతన్య. అమ్మడు హీరోయిన్ గా నటించిన ఫస్ట్ సినిమానే సూపర్ హిట్ అందుకుంది. ఐతే సెకండ్ మూవీగా చేసిన లవ్ మీ సినిమా మాత్రం ఫెయిల్ అయ్యింది. అయినా సరే అమ్మడు ఏమాత్రం జోష్ తగ్గకుండా సినిమాలు చేస్తుంది. ప్రస్తుతం సిద్ధు జొన్నలగడ్డ తో జాక్ సినిమా చేస్తుంది వైష్ణవి చైతన్య. ఆ సినిమాలో సిద్ధు తో మంచి రొమాంటిక్ ఎంటర్టైనర్ గా సినిమా చేస్తున్నట్టుగా ఉంది. బొమ్మరిల్లు భాస్కర్ డైరెక్షన్ లో వస్తున్న సినిమా కాబట్టి వైష్ణవి చైతన్య లక్కీగా ఫీల్ అవుతుంది. ఇక సినిమాలతో పాటు సోషల్ మీడియాలో తన ఫోటో షూట్స్ తో అలరిస్తుంది వైష్ణవి చైతన్య. రకరకాల ఫోటో షూట్స్ తో ఫ్యాన్స్ ని మెప్పిస్తుంది. లేటెస్ట్ గా అమ్మడు దేవకన్యగా మారి ఫోటో షూట్ చేసింది. పండగ వైబ్ ని మరింత పెంచేలా వైష్ణవి లుక్ ఉంది. ముఖ్యంగా ఒక మహారాణి లుక్ తో కనిపిస్తుంది వైష్ణవి చైతన్య. ఈ ఫోటోలు చూసిన చాలామంది మగధీరలో మిత్రవిందకు ఏమాత్రం తీసిపోదనేలా ఉందని కామెంట్స్ చేస్తున్నారు. నిజమే అమ్మడి ఫోటో షూట్ ప్లానింగ్స్ ఎవరు ఇస్తున్నారో కానీ యువరాణి గెటప్ లో వైష్ణవి నిజంగానే దేవకన్యలానే కనిపిస్తుంది.

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309, ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com